
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 342 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 29 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 342 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 29 October 2024 PAGES : 8 PRICE : 5/-



## ఫుట్‌బాల్ అంటే మాకూ ఇష్టమే

- మ్యాచ్ సందర్భంగా స్పెయిన్‌లో మాదిరిగానే భారతీయులు కూడా ఎంతో ఉద్విగ్నతకు లోనయ్యారు
- మ్యాచ్ ఫీవర్ భారత్‌లోనూ ఉంది
- "భారతీయులు స్పానిష్ ఫుట్‌బాల్ ఆటను ఎంతో ఇష్టపడతారు.
- స్పెయిన్ తో బంధం బలోపేతం..
- ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

# రేషన్ కార్డులందరికీ ఉచితంగా గ్యాస్

- ఒక్క సిలిండర్ రాయితీకి సంబంధించిన రూ.895 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతి
- ఉచిత గ్యాస్ సిలిండర్లపై మరో కీలక నిర్ణయం..
- నిధుల విడుదలకు పరిపాలన అనుమతులు
- దీపం పథకం ద్వారా దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది
- "మహిళల ఇంటి ఖర్చులు తగ్గించడానికి ఉమ్మడి రాష్ట్రంలో 'దీపం' పథకం ఆనాడు అమల్లోకి తెచ్చాం
- వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు
- ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఇప్ప టికే ప్రభుత్వం జీవో జారీ



**అమరావతి**

సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్‌లు ఇస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీ మేరకు దీపావళి నుంచి పథకం అమలు కోరుతూ రూ. 894.92కోట్లకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఇదే సమయంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇచ్చేందుకు రూ.2684.75 కోట్లు ఖర్చవుతుందని ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 38ని ప్రభుత్వ ఎక్స్ అఫీషియె కార్యదర్శి జి వీరపాండ్యన్ జారీ చేశారు. దీపావళి ద్వారా పండుగకు ఇళ్లల్లో - మిగతా3లో



## హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు

### నిరాడంబరంగా సాగిన ప్రమాణ స్వీకారం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈమేరకు సోమవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరావు కుంచెం (అలియాస్ కుంచం), తూటా చంద్ర ధన శేఖర్ (అలియాస్ టిసిడి శేఖర్), చల్లా గుణరంజన్ లచే అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ జస్టిస్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార - మిగతా3లో



## రాజకీయ వర్గాల్లో కూడా న్యాయవ్యవస్థ పట్ల ఎంతో గౌరవం ఉంది

- రిటైర్‌మెంట్ కు కొన్ని రోజుల ముందు సుప్రీం సీజే ఆసక్తికర వ్యాఖ్యలు
- గణేశ్ పూజ కోసం ప్రధాని మోదీ తన నివాసానికి రావడంపై మాట్లాడిన చంద్రచూడ్
- అలాంటి సమావేశాలలో న్యాయపరమైన విషయాలే చర్చించబోమని వెల్లడి
- న్యాయవ్యవస్థ బడ్జెట్ రాష్ట్రం నుంచే వస్తుంది
- కానీ ఈ బడ్జెట్ జడ్జిల కోసం కాదు

## విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే అర్హత నీకుందా?

- జగన్‌పై మంత్రి గొట్టిపాటి సెటైర్లు
- మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని నీకు అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది నువ్వు కాదా
- నీ అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా
- విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్‌కోను నాశనం చేసింది నువ్వు కాదా

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటరిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక కరెంటు బిల్లులు పెంచడమేనా అని వైఎస్ జగన్ ప్రశ్నించడంపై తీవ్రంగా మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత నీకు ఉందా అంటూ నిలదీశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని నీకు అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది నువ్వు కాదా అని జగన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. నీ అసమర్థ - మిగతా3లో





## కెనడాలో టెస్లా కారు ప్రమాదం..

- నలుగురు భారతీయులు మృతి
- ప్రయాణిస్తున్న కారు.. హైవేపై ఉన్న గార్డ్ రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో మంటలు
- లేక్ షోర్ బౌల్‌వార్డ్ ఈస్ట్, చెర్రీ స్ట్రీట్ వద్ద గత గురువారం ప్రమాదం జరిగినట్లు టొరంటో పోలీసులు వెల్లడి

## కుల గణన ఉంటుందా లేదా?

- ఓబీసీ లెక్క తేలుతుందా లేదా?
- 2025 నుంచి 2035, ఆ తర్వాత 2035 నుంచి 2045 అన్న రీతిలో లెక్కింపు ప్రక్రియ మారుతుందని ఓ ప్రభుత్వ అధికారి వెల్లడి
- జాతీయ జనాభా రిజిస్టర్‌ను త్వరలోనే చేయనున్న అప్‌డేట్
- 2026 నాటికి జనాభా లెక్కల వివరాలను వెల్లడించనున్నారు.



## వైసీపీపై ప్రజలకు నమ్మకం లేదు

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు.. మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశాలు
- వైసీపీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చేతులెత్తేసింది
- ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న క్రెడిబిలిటీతో వారి సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేయాలి
- వారిలో భరోసా నింపే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం



**విజయవాడ**

ఈ రాష్ట్రంలో క్రెడిబులిటి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు.. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇవాళ(సోమవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... వైసీపీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో - మిగతా3లో



## నాలుగోసారి కూడా మోదీనే ప్రధాని

- బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నాలుగోసారి ప్రధాని చేసేందుకు కట్టుబడి పనిచేయాలని పార్టీ నేతలకు పిలుపు
- మోదీ ప్రధాని అయిన నాటి నుంచి ప్రత్యేక ప్రేమను చూపుతూ మద్దతిస్తున్నారని ప్రశంస
- ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ఆసక్తికర వ్యాఖ్యలు

## చెల్లెలి ఆస్తి దోచుకున్న దుర్మార్గుడు జగన్

- వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున లిక్కర్ మాఫియా జరిగింది
- నాణ్యతలేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారు
- మద్యం తయారీ కంపెనీ నుంచి అమ్మకాలు వరకు అవినీతి చేసి అడ్డంగా దోచుకున్నారు
- మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు



**అనకాపల్లి జిల్లా**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ హయాంలో లిక్కర్ మాఫియాపై మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబంలో చెల్లెలి ఆస్తి దోచుకున్న దుర్మార్గుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి సీఎంగా పనిచేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున లిక్కర్ మాఫియా జరిగిందని ఆరోపించారు. నాణ్యతలేని - మిగతా3లో

# చెల్లెలి ఆస్తి దోచుకున్న దుర్మార్గుడు జగన్

-మొదటిపేజీ తరువాయి

మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారన్నారు. మద్యం తయారీ కంపెనీ నుంచి అమ్మకాలు వరకు అవినీతి చేసి అడ్డంగా దోచుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన లిక్కర్ మాఫియాపై సీఐడీతో విచారణ జరిపిస్తున్నామన్నారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిలో అనకాపల్లి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

**మాజీ కోడిగుడ్డు మంత్రిపై చర్యలు తప్పవు..**

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై మంత్రి విరుచుకుపడ్డారు. మాజీ కోడిగుడ్డు మంత్రి చేసిన అక్రమాలను వెలికితీసి, చర్యలు తీసుకుంటామని అన్నారు. సూపర్ సిక్స్ లో దశలవారీగా అన్ని పథకాలు అమలు చేస్తామని.. దీపావళికి గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూటమి నాయకులకు తగిన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు. వైసీపీ వాళ్ళు..రుషికొండకు గుండు కొట్టారని.. భూములు నొక్కేశారని ఆరోపించారు.




ముఖ్యమంత్రి చంద్రబాబుకి అత్యంత ఇష్టమైన జిల్లా.. ఉమ్మడి విశాఖ జిల్లా అని తెలిపారు. అనకాపల్లి జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

పోలవరం ప్రాజెక్టు సహా అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రాబోయే 20 సంవత్సరాల పాటు కూటమి అధికారంలో ఉండేలా పరిపాలన ఉంటుందన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తామన్నారు. అనకాపల్లిలో వంద పడకల ఎన్టీఆర్ వైద్యాలయాన్ని మల్టీ స్పెషాలిటీఆసుపత్రిగా తీర్చి దిద్దుతామని తెలిపారు. మత్స్యకారులు, బీసీ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కాగా.. ఈరోజు ఉదయం రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అనకాపల్లి జిల్లాకు వచ్చారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో తొలిసారి అనకాపల్లి విచ్చేసిన మంత్రి రవీంద్రకు కూటమి నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం అనకాపల్లి టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి రవీంద్ర నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, కొణకాల రామకృష్ణ, కె ఎస్ఎన్ రాజు, పంచకర్ల రమేష్ బాబు , మాజీ మంత్రులు పప్పల చలపతిరావు, దాడి వీరభద్రరావు తదితరులు హాజరయ్యారు.

# రేషన్ కార్డులందరికీ ఉచితంగా గ్యాస్

-మొదటిపేజీ తరువాయి

వెలుగులు: సీఎం చంద్రబాబు

దీపం పథకం ద్వారా దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. "మహిళల ఇంటి ఖర్చులు తగ్గించడానికి ఉమ్మడి రాష్ట్రంలో 'దీపం' పథకం ఆనాడు అమల్లోకి తెచ్చాం. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుంది. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు..**

ఉచితం సిలిండర్ వస్తుందా? రాదా.. వస్తే ఎవరికి..చాలా కాలంగా మహిళల్లో ఒక్కటే టెన్షన్.. ఆ టెన్షన్‌కు కూటమి ప్రభుత్వం ఫులిస్టాప్ పెట్టింది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్క పథకానికి దీపం వెలిగిస్తున్నారు.. రేపటి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అందుబాటులోకి రానుంది.. సీఎం చంద్రబాబు వంటింటికి ఆర్థిక భరోసా ఇచ్చారని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హామీల అమలు విషయంలో కూట మి ప్రభుత్వం స్పష్టతతో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్‌ని అమల్లోకి తీసుకొస్తోంది.ఈ క్రమంలో సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన తొలి హామీని దీపావళి నుంచి అమల్లోకి తీసుకొస్తోంది.ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తోంది.ప్రస్తుతం గ్యాస్ బండ ధర రూ.876లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25 పోను రూ.851 పూర్తిరాయితీ ఉంటుంది. ఏడాదికి 3 సిలిండర్లు తీసుకోవచ్చు.వాస్తవానికి దీపం పథ కాన్ని గత టీడీపీ హయాం లో అమల్లోకి తెచ్చారు.ఇప్పుడు మళ్లీ ఉచిత సిలిండర్లను ఇవ్వనుండ డంతో గృహిణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో లక్ష మంది లబ్ధిపొందనున్నారు.

**రేపటి నుంచి బుకింగ్స్**




ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఇప్ప టికే ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ నెల 29 నుంచి బుకింగ్స్ ప్రారంభించనున్నారు. దీపావళి (31) రోజున రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన వెంటనే మొదటి ఉచిత సిలిండర్‌ని ఇళ్లకు డెలివరీ చేస్తారు. ఉచిత సిలిండర్ బుక్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్ లబ్ధిదారుడి ఫోన్ నెంబరుకు వెళుతుంది. ఆన్‌లైన్‌లో గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామాల్లో 48 గంటల్లోపు ఆ సొమ్ము డీబీటీ విధానంలో లబ్ధిదారుడి ఖాతాలో జమవుతుంది. విధివిధా నాలపై ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ ఉచిత సిలిండర్లలో మొదటి బండను మార్చి 31వ తేదీ లోపు, రెండోది జూలై 31, మూడోది నవంబరు 31వ తేదీలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఇబ్బంది పడకుండా ప్రభుత్వం టోల్ ఫ్రీ నెం.1967ని ఏర్పాటు చేసింది. లబ్ధిదారులు ఆ నెంబరులో సంప్రదించవచ్చు

**ఈ-కేవైసీ అయితేనే ఉచితం..**

ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడానికి లబ్ధిదారులు వారికి సిలిండర్ సరఫరా చేస్తున్న గ్యాస్ డీలర్ వద్ద ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.జిల్లాలో సుమారు 5,53,000 తెల్లకార్డు దారులు ఉన్నారు. ప్రస్తుతం ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొ రేషన్‌తో కలిపి మొత్తం 41 డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో దీపం పథకం కింద సింగిల్ సిలిండర్లు 162702, డబుల్ సిలిండర్లు 23506 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ కావాల్సి ఉంది. మంగళవారం నుంచి బుకింగ్ ప్రారంభమవు తుంది. అంటే సోమవారం ఒకరోజే ఈ-కేవైసీకి సమయం ఉంటుంది. దీంతో పౌర సరఫరాల అధికారుల్లో హైరా నా మొద లైంది.ఎల్‌పీజీ కనెక్షను ఉన్న తెల్లరేషను కార్డుదారులకు ఈ-కేవైసీ పూర్తిచేయాలని ఆయా డీలర్లకు సూచించారు. ఈ-కేవైసీ చేయించుకోవాల్సిన వినియోగదారులు లక్షల్లో ఉండడంతో ఇబ్బందులు పడకుండా యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.పౌర సరఫరాల జిల్లా అధికారి జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1,06,772 మా త్రమేనని చెప్పారు. డబుల్ సిలిండర్లు 12 వేలు, ఉజ్వల కనెక్షన్లు 23 వేలు ఉన్నాయన్నారు.ఈ లెక్క ప్రకారం చూస్తే తెల్లరేషను కార్డుదారులకు ఆయన చెప్పిన గ్యాస్ కనెక్షన్ల సం ఖ్యకు పొంతన కుదరకపోవడం గమనార్హం. అధికారులు పూర్తిగా సమాయత్తం కాకపోతే మహిళల నుంచి ప్రభు త్వంపై విమర్శలు వచ్చే అవకాశం ఉంది.అందువల్ల ప్రజా ప్రతినిధులు తమ బాధ్యత నిర్వర్తించాల్సిన అవసరం ఉంది.

# ఇక అమరావతి మాములుగా లేదుగా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అమరావతికి మించి మరే ప్రయారిటీ లేదు. దానిని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ ఐదేళ్లలో అమరావతిని ఒక దశకు తేవాలన్నది ఆయన ప్రయత్నంగా కనిపిస్తుంది. అమరావతి తర్వాతే ఆయనకు ఏదైనా.. అలా ముందుకు సాగుతున్నారు. అమరావతిలో పనులు పరుగులు పెట్టించాలన్న భావనతో ఉన్న చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు ప్రపంచ బ్యాంకు నిధులు పదిహేను వేల కోట్ల రూపాయలు మంజూరు అవుతాయని చెప్పడంతో ఇక టెండర్లను పిలిచేందుకు చంద్రబాబు సర్కార్ సిద్ధమయింది. అందుకు సీఆర్డీఏ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 36 కోట్ల రూపాయలు వెచ్చించి అమరావతిలో చెట్లను తొలగించారు. ముళ్లపొదలన్నింటినీ క్లియర్ చేసేసి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచారు. అయితే ఇప్పుడు భవనాల నిర్మాణాలను అత్యవసరంగా ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ప్రతి రోజూ మున్సిపల్ శాఖ, సీఆర్డీఏ అధికారులు వెంట పడుతూ అమరావతి పనులను సమీక్షిస్తున్నారంటే ఎంత ప్రిస్టేజ్ గా తీసుకున్నారో అర్థమవుతుంది. ప్రపంచబ్యాంకు నిధులతో అమరావతిలో కొత్త అసెంబ్లీ, కొత్త సెక్రటేరియట్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల క్వార్టర్ల నిర్మాణంతో పాటు ఉన్నతాధికారుల క్వార్టర్ల ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేసి తొలి దశ పనులను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు నిధుల కోసం వెయిట్ చేయకుండా ముందుగా హడ్కో నుంచి పదకొండు వేల రూపాయలు రుణం తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈరోజు సాయంత్రం హడ్కో ఛైర్మన్ తో ఆయన సచివాలయంలో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణం కోసం పదకొండు వేల రూపాయలు రుణాన్ని చంద్రబాబు అడగనున్నారు. దీంతో చంద్రబాబు నాయుడు అటు ప్రపంచ బ్యాంకు నిధులు పదిహేను వేల కోట్లు, ఇటు హడ్కో నిధులు పదకొండు వేల కోట్ల రూపాయలతో కలసి మొత్తం 26 వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతిలో నిర్మాణాల వేగం పెంచాలని నిర్ణయంలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా రైల్వే లైన్ ను కేటాయించడం



తమకు మరింత అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. దేశంలోనే అతి పెద్ద నగరంగా, అత్యాధునిక వసతులతో కూడిన రాజధానిగా నిర్మాణం చేయాలన్న తపన చంద్రబాబులో కనిపిస్తుంది. చంద్రబాబు ప్రస్తుతం కసిమీద ఉన్నట్లే అనిపిస్తుంది. అందుకే అమరావతి కోసం ఆయన ఎన్ని వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి కూడా వెనకాడటం లేదు. అదే రాష్ట్రానికి సంపదను తెచ్చిపెడుతుందని ఆయన విశ్వసిస్తున్నారు. తన హయాంలోనే అమరావతి నిర్మాణం పూర్తయి చరిత్రలో తన పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇందులో తప్పేమీ లేదు కానీ.. నిధులన్నీ అమరావతికే వెచ్చిస్తే అప్పులు తెచ్చి అమరావతిని అందంగా తీర్చి దిద్దితే.. సంక్షేమ పథకాల సంగతి ఏంటన్న ప్రశ్న కూడా ప్రశ్న గానే మిగులుతుంది.



## హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లోని పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై.లక్ష్మణరావు, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీపై ప్రజలకు నమ్మకం లేదు

-మొదటిపేజీ తరువాయి

చేతులెత్తేసిందని ఆ పార్టీకు క్రెడిబులిటి లేదని ప్రజలకు అర్థమైందని అన్నారు. వైసీపీపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న క్రెడిబులిటితో వారి సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేయాలని, వారిలో భరోసా నింపే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ప్రతి వారం రెండు సార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి క్యాడర్‌లో నూతన ఉత్తేజం నింపాలని, కార్యవర్గానికి సూచించినట్లు షర్మిల వెల్లడించారు.

**జగన్ ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు...**

మరోవైపు.. తన అన్న జగన్మోహన్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ విరుచుకుపడ్డారు. స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషనాగుగా ఆయన్ను అభివర్ణించారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలిపారని.. జగన్ మళ్లీ సీఎం కాకూడదని ఆమె కంకణం కట్టుకున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం చేసిన వ్యాఖ్యలపై ఆమె 'ఎక్స్'లో మండిపడ్డారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి చంద్రబాబే కారణమైతే.. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాడిదలు కాశారా అని ఆయన్ను నిలదీశారు. 'జగన్ ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉండి.. ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వేయలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా' అని ధ్వజమెత్తారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదన్నారు. కాంగ్రెసను ఆయన రెండు సార్లు అధికారంలోకి తీసుకొచ్చారని.. బంగారు బాతును ఎవరూ చంపుకోరని.. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరని స్పష్టం చేశారు. వైఎస్ మరణం తర్వాత చార్జిషీటులో ఆయన పేరు చేర్పించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. 'కేసుల నుంచి బయటపడేందుకు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి (సీనియర్ న్యాయవాది)తో కలసి ఈ కుట్ర చేయలేదా? కుట్ర చేయకపోతే జగన్ సీఎం అయిన వెంటనే అదనపు అడ్వకేట్ జనరల్ పదవి ఆయనకు ఎందుకిచ్చారు' అని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని అన్నారు. 'ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా.. బాబే కనిపిస్తున్నట్లుంది' అని ఎద్దేవాచేశారు. బాబు కళ్లలో ఆనందం చూడడానికో.. ఆయన బ్రాండింగ్‌ను ఫాలో అవ్వడానికో.. ఆయన్ను ఇంప్రెస్ చేయడానికో పనిచేయాల్సిన అవసరం వైఎస్ బిడ్డకు ఎప్పటికీ రాదన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే అర్హత నీకుందా?

-మొదటిపేజీ తరువాయి

పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్‌కోను నాశనం చేసింది నువ్వు కాదా .. పీపీఏలను రద్దు చేసి, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా అని మండిపడ్డారు. 2022-23, 23-24 ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది నువ్వు కాదా అని జగన్‌ను గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. డిస్కంలు విద్యుత్ చార్జీల పెంపునకు ఈఆర్సీ అనుమతి కోరింది జగన్ హయాంలోనే అని అన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్ రెడ్డా, చంద్రబాబు నాయుడు పాలనను విమర్శించేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన తప్పిదాలతోనే అనవసరంగా హిందూజా పవర్ కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చిందని మండిపడ్డారు. జగన్ హయాంలో ప్రతి వ్యవస్థ నాశనమైందని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పోలవరం పూర్తి చేస్తానని, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. తప్పులు అన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏంటని మండిపడ్డారు.

## విజయమ్మ ఎటూ,,,,

**విజయవాడ :** వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఆస్తుల వివాదం రచ్చ రచ్చగా మారింది. రోడ్డు మీదకు ఎక్కింది. రాజకీయంగా చర్చకు దారి తీసింది. కుటుంబాల గొడవ ఎందుకని జగన్ ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో కుటుంబం గొడవ కాదని, ఒక తల్లి, చెల్లికి జరిగిన అన్యాయం అంటూ అధికార పక్షం వాదిస్తుంది. ఇటు వైఎస్ షర్మిల రోజుకో లేఖలను విడుదల చేస్తున్నారు. జగన్ తరుపున మీడియా సమావేశాలు పెట్టి వైఎస్ షర్మిల పైన, చంద్రబాబుపైన వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. జగన్ ఓటమి పాలయి రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ ఆస్తుల వివాదం నిజంగానే జగన్ కు తలనొప్పిగా మారింది. అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు లేవని స్పష్టంగా అర్థమయింది. ఈ విషయాన్ని జగన్ స్వయంగా కూడా చెప్పారు. రాజకీయంగా తనను వ్యతిరేకించడమే కాకుండా, వ్యక్తిగతంగా తనను, తన కుటుంబంపై విమర్శలు చేయడంతో ఆమెతో తెగదెంపులు చేసుకోవడానికే సిద్ధపడినట్లు కనిపిస్తుంది. పేగు బంధం, రక్త సంబంధం అంటూ ఇక సెంటిమెంట్ తో వేలాడే సూచనలు మాత్రం ఇద్దరి వద్ద కనిపించడం లేదు. వైఎస్ షర్మిల కూడా జగన్ కు దీటుగానే స్పందిస్తున్నారు. తాను ఏ విషయంలో తగ్గనని, తన వాటా తనకు కావాల్సిందేనంటూ.. ఒక ఆడపడుచుకు అన్యాయం చేస్తావా? అంటూ నిలదీయడానికి సిద్ధమయ్యారు. ఈ పరిస్థితుల్లో తల్లి విజయమ్మ మౌనం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తల్లి విజయమ్మ ఎటు వైపు మొగ్గు చూపుతుందని రాజకీయ పార్టీలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. వైఎస్ కుటుంబ సభ్యులు కూడా విస్తుబోయి చూడటం మినహా ఈ వివాదంలో తలదూర్చే ప్రయత్నం చేయడం లేదు. వైఎస్ కు సోదరులు, చెల్లెళ్లు ఉన్నప్పటికీ వారంతా ఈ కాంట్రవర్సీలో కాలుమోపడం లేదు. మనకెందుకు వచ్చిన తంటా అని గమ్మున ఉన్నారు. ఇక తల్లి విజయమ్మ పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉంది. ఒకవైపు కన్న కొడుకు, మరొక వైపు గారాల కూతురు. ఇద్దరినీ వదులుకోలేరు. ఇద్దరితో బంధాన్ని తెంచుకోలేరు. తనకు సాయం చేసేవారు కూడా లేరు. అసహాయ స్థితిలో విజయమ్మ ఉన్నట్లే కనపడుతుంది.

01 నేడు బాలినేని పిటీషన్ పై తుది తీర్పు మానసిక వేదన... విజయమ్మ ఎటువైపు మొగ్గు చూపినా మరొకరు హర్ట్ అవుతారు. హర్ట్ అవ్వడమే కాదు దూరమవుతారన్న భయం ఆమెను వెంటాడుతుంది. కానీ ఇద్దరు మొండోళ్లు అని తెలుసు. తాను చెప్పినా వినరని ఆమెకు తెలియంది కాదు. అలాగని మౌనంగా ఉంటే ఈ రచ్చ ఎన్నాళ్లు కొనసాగుతుందో తెలియదు. దీంతో ఆమె లోటస్ పాండ్ లో ఉండి తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిసింది. ఎవరూ ఈ వివాదాన్ని పరిష్కరించలేని పరిస్థితుల్లో, తాను పెదవి విప్పలేని విషయం కావడంతో ఆమె బాధ వర్ణనాతీతం. ఏ కన్నతల్లికీ ఇలాంటి బాధ రాకూడదు. ఆమె బతికుండగానే రెండు గోడలు వెలిశాయి. అడ్డుగోడలు తొలిగిపోయేలా లేవు. కుమిలిపోతున్నారు. కుంగిపోతున్నారు. విజయమ్మను మాత్రం వైఎస్ జగన్ కానీ, షర్మిల కానీ దృష్టిలో ఉంచుకోకుండా తమ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారు. మధ్యలో నలిగిపోయేది తల్లి విజయమ్మ మాత్రమే. వైఎస్ అభిమానులు కూడా విజయమ్మ ఏదో ఒకటి చేసి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాలని కోరుకుంటున్నారు.

## వైసీపీ హయాంలోని రహస్య జీవోలు బయటపెట్టండి..

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో రహస్యంగా ఉంచిన జీవోలు అన్నింటినీ బహిర్గతం చేయాలని నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకు ఇచ్చిన రహస్య జీవోలు అన్నింటినీ జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారును ఆదేశించింది ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జీవోఐఆర్ వెబ్‌సైట్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రభుత్వానికి సంబంధించిన ఉత్తర్వులు, జీవో కాపీలను అందులో అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 మధ్య విడుదల చేసిన ఉత్తర్వులను మాత్రం సైట్‌లో అప్‌లోడ్ చేయలేదు.



## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

**వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 28)

పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును జలవనరుల శాఖ మంత్రి (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యుత్ చార్జీలు పెంచాలని ఈఆర్సీని కోరింది

**పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి కాదా?**
**5 ఏళ్ళ పాలనలో 9సార్లు కరెంటు చార్జీలు పెంచారు**
**ప్రజలపై మోయలేని భారం మోపింది మీరు కాదా జగన్‌రెడ్డి?**
**విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 28)

తన 5 ఏళ్ల పాలనలో 9సార్లు కరెంటు చార్జీల పెంచి పేదలపై మోయలేని భారం మోపిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ విద్యుత్ చార్జీల పెంపుపై మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా జగన్? అని ప్రశ్నించారు. నీ అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా? విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్కోని నాశనం చేసింది నువ్వు కాదా ? పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా? 2022-23, 23-24 ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది నువ్వు కాదా జగన్? డిస్కంలు విద్యుత్ చార్జీల పెంపుకు ఈఆర్సీ అనుమతి కోరింది నీ హయాంలో కాదా? 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్ రెడ్డా చంద్రబాబు నాయుడు పాలనను విమర్శించేది? నువ్వు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది? నీ హయంలో ప్రతీ వ్యవస్థ నాశనం అయ్యింది నిజం కాదా? పోలవరం పూర్తి చేస్తాను, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసింది నువ్వు కాదా? తప్పులు అన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏంటని గొట్టిపాటి రవి కుమార్ జగన్‌ని నిలదీశారు.

# విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవరుచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**




(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 28)

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. కేవలం పాఠ్యాంశ సంబంధమైన విషయాలకే పరిమితం కాకుండా ఎక్స్ కరికులమ్ అంశాలపైనా దృష్టి సారించాలని సూచించారు. కొండపిలోని డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న జోన్-స్థాయి సైన్స్ ఫెయిర్ ను సోమవారం ఆమె ప్రారంభించారు. "ఫ్యూచర్ ఆన్ 2024-25" పేరుతో రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి, వేదికపై ఉన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ కార్యక్రమానికి కలెక్టర్ అంకురార్పణ చేశారు. విద్యార్థులు రూపొందించి ఎగ్జిబిషన్ లో పెట్టిన వివిధ ప్రాజెక్టులను ఆమె ఈ సందర్భంగా ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్స్ వలన

# నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చర్యలు

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**
**బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు పాటించాలి**
**పిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలి**
**జిల్లాలో అక్రమంగా టపాసులు తయారు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)

అనుమతులు లేకుండా, నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచించారు. దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి ఉండాలని, బాణసంచాలు, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, శాశ్వత, తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారని, లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని, బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై వారిపై నిఘా ఉంచాలని, టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకాణాల వద్ద భద్రత (తరువాయి 4లో...)

# మండల కేంద్రాల్లో ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమం

**రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనంతసాగరం మండల కాంప్లెక్స్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో తొలిసారిగా మంత్రి ఆనం ఆధ్వర్యంలో అనంతసాగర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి పెద్దఎత్తున మండల, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహణకు విస్తృతమైన ఏర్పాటు చేశారు. అనంతసాగరం మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీల ప్రజల అర్జీలు ఆన్లైన్ నమోదు కోసం 25 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేసి వేగంగా పరిశీలించే దిశగా చర్యలు చేపట్టారు. ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి, అధికారుల సమక్షంలో చర్చించి పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేవలం అర్జీలు తీసుకోవడమే కాదు... వాటికి సత్వర పరిష్కారం చూపడం కోసమే అనంతసాగరం మండలం నుంచి ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెద్దఎత్తున భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని, వారం రోజులుగా శ్రమించి పటిష్ట ఏర్పాట్లు చేసిన రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే తరహాలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేసి....

అర్జీ పరిష్కార స్థితిని అర్జీదారుని మొబైల్ నెంబర్ కు తెలియజేసేలా ఏర్పాట్లు చేసామని, ప్రతి అర్జీకి జవాబుదారీతనం ఉండేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు మంత్రి చెప్పారు. దానికి సమస్యలపై వచ్చిన అర్జీలకు 15 రోజుల్లో జవాబు ఇస్తామని, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలోని సమస్యలపై కొంత సమయం పడుతుందని మంత్రి చెప్పారు. ఎప్పటికప్పుడు అర్జీదారునికి అర్జీ స్థితిని అధికారులు తెలియజేస్తామని మంత్రి చెప్పారు.

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి విషయంలోనూ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే తన ప్రథమ కర్తవ్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

**అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రణాళిక : మంత్రి ఆనం**

సోమశిల జలాశయం అభివృద్ధి పనులు, సోమేశ్వరాలయ పునర్నిర్మాణం, నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైను, జాతీయ రహదారుల ఏర్పాటుతో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైను పూర్తి చేసి ఆత్మకూరు మెట్ట ప్రాంత ప్రజలకు రైలు సౌకర్యం కల్పించడమే తన ప్రధాన లక్ష్యంగా మంత్రి చెప్పారు. ఈ రైల్వే లైన్‌ను నెల్లూరుకు అనుసంధానించేలా ప్రతిపాదనలు కూడా చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తద్వారా పంట ఉత్పత్తులను సులభంగా తరలించే సౌకర్యం కలుగుతుందని మంత్రి చెప్పారు. (తరువాయి 4లో...)





# మండల కేంద్రాల్లో ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమం



నియోజకవర్గంలో అన్ని రోడ్లను చిన్న గుంతలు కూడా లేకుండా ప్యాచ్ వర్క్ లు చేయిస్తామని, రోడ్ల వెడల్పు, మరమత్తు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. అనంతసాగరం మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తామని మంత్రి చెప్పారు. మార్చి 31లోగా రోడ్డు పనులను పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

**అనంతసాగరంతో ఆనం కుటుంబానికి ప్రత్యేక అనుబంధం**

అనంతసాగరం మండలంతో ఆనం కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్న మంత్రి, మీ అభిమానాన్ని పదిలం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అనంతసాగరంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ఇకనుంచి అయినా అనంతసాగరం మండల అభివృద్ధికి ఎంపీపీలు, సర్పంచులు, జడ్పిటిసిలు అందరూ కలిసి రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

**సోమేశ్వరాలయ పునర్నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరు**

సోమశిల లోని సోమేశ్వరాలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ తరపున 8.40 కోట్ల రూపాయలను మంజూరు చేశామని మంత్రి చెప్పారు. ఆలయ నిర్మాణానికి ఇంకా అవసరమైన నిధులను కూడా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే శృంగేరి పీఠాధిపతి వారి ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం ఉన్నట్లు, మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

**సూపర్ సిక్స్ హామీల అమలే ప్రధాన లక్ష్యం**

ఎన్నికల్లో తమ పార్టీ విజయానికి కారణమైన సూపర్‌సిక్స్ హామీల అమలుకు తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కట్టుబడి వున్నారని, దీపావళి నుంచి ఆడపడుచులకు మహాశక్తి స్కీమ్ ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ సూపర్ సిక్స్‌ను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి చెప్పారు.

**ప్రత్యేక విజ్ఞాపనల పరిష్కార వేదికకు 1246 అర్జీలు : జేసీ కార్తీక్**

అనంతసాగరం ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలు సమస్యలపై 1246 అర్జీలు అందినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై 662 అర్జీలు అందాయని, వీటిలో ఎక్కువ భూముల రీసర్వే కు సంబంధించి వున్నట్లు జేసి చెప్పారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 108, పంచాయతీరాజ్ కు 80, సెర్ఫ్ కు 62, సివిల్ సప్లయిస్ కు 39, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి 46, విద్యుత్ శాఖకు 32, ఇరిగేషన్ 20, దేవదాయశాఖ సంబంధించి 16 అర్జీలు అందినట్లు జెసి చెప్పారు. ప్రజలు కూడా సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రానికి రాకుండా మండల స్థాయిలోనే అర్జీలను పరిష్కరించుకోవాలని జేసి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, తాసిల్దార్ సుధీర్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, సునీత, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవరుచుకోవాలి









విద్యార్థులలో తమ ప్రతిభను చాటుకోవాలనే పోరాట స్ఫూర్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సైన్స్ ఫెయిర్లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. తద్వారా శాస్త్రీయ ధృక్పథం పెరగడంతోపాటు భయం తొలగి వ్యక్తిత్వ వికాసం కూడా వస్తుందన్నారు. విద్యార్థి దశలోనే అన్ని విధాలా మనోవికాసం సాధించాలని వారిలో స్ఫూర్తి నింపారు. ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కూడా లభిస్తుందన్నారు. విద్యార్థులందరు, ముఖ్యంగా బాలికలు 18 సంవత్సరాలు నిండేవరకూ పెళ్లి చేసుకోకుండా చదువుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగానే "బంగారు బాల్యం" పేరుతో జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాలు కూడా రూపొందించిందన్నారు. టీచర్లు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగానే భావించి ఆయా అంశాలపై వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ డి జయ మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నేపథ్యాన్ని వివరించారు. ఏపిఎస్‌డబ్ల్యూ ఆర్‌ఈఐఎస్ కార్యదర్శి ఆదేశాల ప్రకారం సైన్స్, మ్యాథమాటిక్స్, సోషల్ స్టడీస్, ఐసిటి, ఆర్ట్స్ అండ్ సైన్స్ విభాగాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 21 సైన్స్ ఫెయిర్స్ లలో 165, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో11 సైన్స్ ఫెయిర్లో 95, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 8 సైన్స్ ఫెయిర్స్‌లో 65 ప్రదర్శనలు నిర్వహించి వినూత్న ప్రదర్శన చూపిన 61 మందికి ప్రస్తుతం జోనల్ స్థాయిలో అవకాశం కల్పించామన్నారు. జోనల్ స్థాయిలో 16 నుంచి 20 మందిని ఎంపిక చేసి గుంటూరు జిల్లా ఉప్పలపాడులో నవంబర్ లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్కు పంపుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ కె పద్మజ, నెల్లూరు జిల్లా కో ఆర్డినేటర్ కె జయలక్ష్మి, ఎంపిడిఓ రామాంజనేయులు, తహసీల్దార్ మురళి, ఎంఈఓ 1 సురేఖ, ఎంఈఓ 2 రామారావు, ప్రిన్సిపాల్ అరుణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

# యాదవులకు నామినేటెడ్ పదవులలో అధిక ప్రాధాన్యత కల్పించాలి

## ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 28)**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యాదవులకు నామినేటెడ్ పదవులలో అధిక ప్రాధాన్యత కల్పించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఒంగోల్ హుడా చైర్మన్ పదవిని యాదవుల కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. నూటికి 80 శాతం యాదవులు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఏకైక కులం యాదవ కులం అని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న వ్యక్తిగత స్వార్థానికి పోకుండా ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు యాదవులు ఖుషి అమోఘం అని అన్నారు. అలాంటి కులానికి రాజకీయంగా అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లాలో ఒక ఎమ్మెల్సీ అవకాశం కూడా కల్పించాలని శ్రీనివాసులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు గతంలో ఎన్టీ రామారావు యాదవుల ఓట్ల శాతాన్ని గమనించి రెండు ఎమ్మెల్యే ఒక ఎంపీ పదవిని యాదవుల కేటాయించిన విషయం ప్రస్తుత ముఖ్యమంత్రి గుర్తించాలని తెలిపారు.

# నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చర్యలు

చర్యలను ఎప్పటికపుడు పరిశీలన చేయాలని, ముందస్తు జాగ్రత్తలు వల్లనే ప్రమాదాలను నివారించగలమని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించవద్దని, అదేవిధంగా ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100, 112 లకు లేదా పోలీస్ వాట్స్అప్ నెంబర్ 9121102266 లేదా స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలని సూచించారు. ల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

నిమ్మల రామనాయుడు మంగళవారం సందర్శిస్తారని యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. అదేవిధంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొంటారన్నారు. అదే విధంగా కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి అధికారులు, నియోజకవర్గ రైతులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మా బిడ్డను ఆదుకోండి

## కలెక్టర్‌ను కోరిన చేనేత కుటుంబం



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, అక్టోబర్ 28)**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురి గ్రామానికి చెందిన చేనేత కుటుంబం తమ ఆర్థిక పరిస్థితులు సవ్యంగా లేని కారణంగా మానసికంగా శారీరకంగా వికలాంగురాలైన తన కూతురు ఉషను పోషించగలిగే శక్తి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జేవి మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే చేనేత కుటుంబానికి గుర్రం చెందిన వెంకటసుబ్బయ్య, శివ పార్వతి దంపతులు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. వారి కుమార్తె ఉష 17 సంవత్సరాలు వచ్చినప్పటికీ మానసికంగా శారీరకంగా వికలాంగురాలు అయిన కారణంగా పోషణ భారం కుటుంబంపై తీవ్రంగా పడటంతో కుటుంబ పోషణ కష్టతరమైందని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంలో తెలిపారు. మిగిలిన ముగ్గురు పిల్లలతో కుటుంబ పోషణ భారం, కుటుంబ యజమాని అయిన వెంకటసుబ్బయ్య హృదయ సంబంధ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టివేసిందని శివ పార్వతి కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల తన బిడ్డను ఆదుకుని సహాయం చేయాలని ఆమె వినతిపత్రంలో అభ్యర్థించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జెవి మురళి మాట్లాడుతూ వికలాంగురాలు కోటాలో ఆమెకు ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అన్ని విధాల అందించే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని శివపార్వతి మీడియాకు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల హెల్త్ అలవెన్సు బకాయిలు ఇవ్వాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 28)**

పొదిలి నగర పంచాయితీలోని మున్సిపల్ కార్మికుల హెల్త్ అలవెన్సు బకాయిలను తక్షణం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పొదిలి నగర పంచాయితీ ఆఫీసు వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా జరిగింది.ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీ కార్మికులకు 36నెలల హెల్త్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రతి కార్మికుడికి 2,16,000 రూపాయలు హెల్త్ అలవెన్సు రావాల్సి ఉందన్నారు.16 రోజుల సమ్మె ఒప్పందాలు 10 నెలలు అయినా నేటికి అమలుకాలేదన్నారు.కనీసం పండుగ అలవెన్స్ 1000 రూపాయలు చెల్లించలేద న్నారు.అత్యంత దుర్గంధంతో కూడిన పారిశుధ్య పనులు చేస్తూ ప్రజలందరికి ఆరోగ్య బధ్రత కల్పిస్తున్న కార్మికులు సమ్మె ఒప్పందాలను ప్రభుత్వం అమలు చేయకపోగా రాజకీయ కక్షసాధింపుతో కార్మికులను తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మికులందరికి మౌత్ మాస్కులు, హ్యాండ్ గ్లౌజులు సరఫరా చేయాలన్నారు. మహిళా కార్మికులకు వెంటనే యూనిఫాం ఇవ్వాలన్నారు.పెరుగుతన్న జనాభా, విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికులు సంఖ్యను పెంచాలన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాసరావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పొదిలి నగర పంచాయితీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి సుబ్బయ్య, బి కోటేశ్వరావు, నాయకులు కెవి నరసింహం, జి నాగేశ్వరావు, రామయ్య, పి నాగేంద్రం, కోటేశ్వరమ్మ, రాజయ్యలు పాల్గొన్నారు.

# కంభంలో పట్టుబడ్డ అక్రమ బాణాసంచా

## సీజ్ చేసిన ఎస్ఐ నరసింహారావు





**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 28)**

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్లో అమరావతి – అనంతపురం జాతీయ రహదారిలోని ఒక రూములో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ దీపావళి బాణాసంచాను ఆదివారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఆ బాణాసంచా విలువ సుమారు రూ.3,75,000 ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ జనసంచారం మధ్యలో ఇలా అక్రమంగా బాణాసంచా నిలువ ఉంచడం నేరమని ఇలాంటి వాటిపై కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా రెవెన్యూ అధికారి బీసీహెచ్ ఓబులేసు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బీసీహెచ్ ఓబులేసు తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డిఆర్ఓ ఛాంబర్ వద్ద కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ అందరూ, కలెక్టరేట్ అధ్యక్షులు పూతకోలు శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 28)
నాయుడుపేట ఎల్ఐసి ఆఫీస్ ప్రాంగణంలో ఏజెంట్లు మహా నిరసన చేస్తున్నారు. అక్టోబర్ 1 నుంచి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఎన్ఐసి మేనేజ్మెంట్ తమ సమస్యలకు పరిష్కారం చూపకపోవడంతో సోమవారం మహా నిరసన కార్యక్రమం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి నాయుడు, సంచి వీరాస్వామి, బాల గురునాథం ఏజెంట్లు పాల్గొన్నారు

## సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పెనుగొండ శీను




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ఒంగోలు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రెడ్డి సోమవారం కందుకూరు విచ్చేసిన సందర్భంగా కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేమిరెడ్డి పట్టాభిరెడ్డిని, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోదుకూరి శ్రీనివాసులు (పెనుగొండ శ్రీను) వారిరువురిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల సమస్యల గురించి పట్టాభి రెడ్డి తో చర్చించారు. డీలర్ల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వానికి తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరిస్తానని పట్టాభిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రేషన్ డీలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చలపతి విజయవర్ధన్‌రావులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి

### జీవిత ఖైదీల విడుదల సాధన సమితి డిమాండ్
### జనవరి 26న ప్రభుత్వం విడుదల చేసే జీవిత ఖైదీల జాబితాలో చేర్చాలని
### బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
### రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానన్న కలెక్టర్ జేవీ మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 28)
30 ఏళ్లుగా జీవిత ఖైదు అనుభవిస్తున్న 1993లో చిలుకలూరిపేట బస్సుదహనం కేసులో నిందితులు సాతులూరి చలపతి గంటెల విజయవర్ధన్ రావుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జేవి మురళిని కలిసి వెనుక పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవిత ఖైదీల విడుదల కోసం రూపొందిస్తున్న మార్గదర్శకాలలో ఉన్నటువంటి కొన్ని






అమానవీయ నిబంధనల వలన వందలాది మంది సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విముక్తి చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జే విద్యాసాగర్ మాట్లాడుతూ, మరణశిక్ష నుంచి జీవిత ఖైదుగా మారిన వారు విడుదలకు అనర్హులు అనే మార్గదర్శకాన్ని మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించగలిగితే, సమాజంలో ఆర్థిక అసమానతలు, జీవనోపాదిలేమి కారణంగా నిదితులుగా మారిన చలపతి - విజయవర్ధన్ రావులు విడుదల అయ్యే అవకాశం ఉందనీ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 1993 మార్చి 8న జరిగిన చిలుకలూరిపేట బస్సుదహనం కేసులో 32 యేండ్ల వాస్తవ కఠిన కారాగారశిక్ష రిమిషన్ తో కలిపి 40 సంవత్సరాలు జీవిత ఖైదు శిక్ష పూర్తి చేసుకున్న నిందితులు సాతులూరి చలపతి, గంటెల విజయవర్ధన్‌రావులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పౌర సమాజం నుండి మద్దతు కోసం కృషి చేస్తున్నదని విద్యాసాగర్ తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 న రాష్ట్ర ప్రభుత్వం జీవిత ఖైదీల విడుదలకు చేస్తున్న ఏర్పాటును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నిందితుల కుటుంబం నుండి, జీవిత ఖైదీల విడుదల సాధన సమితి తరపున వినతి పత్రములు కూడా ప్రభుత్వ పెద్దలకు అందజేయడం జరిగిందనీ, జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 29 మంగళవారం రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను కలిసి వినతి పత్రం అందజేస్తామని నాగార్జున రెడ్డి తెలిపారు. ఈవిషయంలో పౌరసమాజం కూడా నిందితులపట్ల సానుకూలంగా స్పందిస్తున్నదనీ, సెప్టెంబర్ 27న విజయవాడ ప్రెస్ క్లబ్ నందు, అక్టోబర్ 7న గుంటూరు అంబేద్కర్ భవన్ నందు, అక్టోబర్ 25న చీరాల ఎన్జీవో నందు సంఘీభావ సమావేశాలు నిర్వహించినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి, అమలాపురం మరియు విశాఖపట్నంలలో సంఘీభా సమావేశాల కోసం ఏర్పాట్లు జరుగుచున్నవనీ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ప్రతినిధి నాగార్జున రెడ్డి తెలిపారు. చలపతి-విజయవర్ధన్ ల విడుదల పట్ల పౌరసమాజం సానుకూల వైఖరిని దృష్టిలో ఉంచుకుని, మరణశిక్ష నుంచి జీవిత ఖైదుగా మారిన వారు విడుదలకు అనర్హులు అనే మార్గదర్శకాన్ని మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించగించి, చిలుకలూరిపేట బస్సుదహనం కేసులో నిందితులు సాతులూరి చలపతి %-% గంటెల విజయవర్ధన్ రావుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడానికి చొరవ తీసుకోవాలనీ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో మట్టి చేతుల బాస ఎడిటర్ ఎన్.జె.విద్యాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి, విసికె చంద్రశేఖర్, అడ్వకేట్ పవన్ కుమార్, జర్నలిస్టులు దాసు, చిన్న , శ్రీరామ్, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# 13 డివిజన్‌లోని కాలువ ఆక్రమణలపై విచారణ చేపట్టాలి

### కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)
నెల్లూరు 13 డివిజన్‌లోని తెలుగుదేశం పార్టీ చేసిన కాలువ ఆక్రమణలపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌కు 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున సోమవారం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు 13 డివిజన్లో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు 13వ డివిజన్‌లో పార్కు స్థలంలో అక్రమ కట్టడం జరపడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందన్న నెపంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై టిడిపి నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 2014 -19 కాలంలోనే 13 డివిజన్ లో కాలువ ఆక్రమణలు జరిగాయి అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఇప్పుడు టిడిపి నేత ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కాలువ ఆక్రమణలు జరిగాయని.. దీనిపై 607 సర్వే నెంబర్ ప్రకారం రీ సర్వే చేయాలి కమిషనర్ కు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదమన్నారు. మేము కూడా 607 సర్వే నెంబర్ ప్రకారం కాలువ ఎక్కడి నుంచి అయితే ప్రారంభమైందో అక్కడి నుంచి రిసర్వే జరిపి.. ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కమిషన్‌ని కోరుతూ మెమోరాండం అందజేశామని తెలిపారు. ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్‌ను సూటిగా ఒకే ప్రశ్న అడుగుతున్నాం.. నీతో ఉంటున్న తెలుగుదేశం పార్టీ నేత.. వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన 200 కోట్ల రూపాయలు విలువ చేసే భూములు ఆక్రమించి ఇళ్ళ నిర్మాణం జరిపిన విషయం నీకు తెలియదా.. దానిపై మీరెందుకు విచారణ కోరడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ భూ ఆక్రమణలపై కోర్టు ఐదు నెలల కింద నోటీసులు ఇచ్చి కాళీ చేయించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. వాటిని అమలు చేయకుండా టిడిపి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. టిడిపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే ముందు వేణుగోపాలస్వామి ఆలయ భూములను పరిరక్షించాలని కోరారు. 13 వ డివిజన్లో అభివృద్ధి జరిగింది అంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడిందన్నారు. 13వ డివిజన్‌లో పెండింగ్ లో పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేసి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నేత ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ పబ్లిసిటీ పిచ్చితోనే అర్థం పర్థం లేని ఆరోపణలన్నీ చేస్తున్నారని ఆరోపించారు. నన్ను రాజకీయంగా దెబ్బ కొట్టాలని.. వారికి ఓటు వేయలేదనే ఒక అనుమానంతో నా డివిజన్ లోని 6 మంది నిరు పేదలను మంత్రి నారాయణ తమ సంస్థల్లో ఉద్యోగం నుంచి నిట్ట నిలువునా తీసేసి పేదల కడుపు మండించారని అన్నారు. ఇంకోసారి చౌకబారు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



# యాక్టిజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా గోన

### కనిగిరి గర్ల్స్ హై స్కూల్ నందు యాక్టిజన్ క్లబ్ ఎన్నిక
### యాక్టిజన్ క్లబ్ ప్రెసిడెంట్‌గా టి నిరీక్షణ
### యాక్టిజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా గోన రిత్విక విజయం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 28)
కనిగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఆరవ తరగతి విద్యార్థులకు డిఏయస్‌యఫ్ సర్వ శిక్ష అభియాన్‌ల ఆధ్వర్యంలో యాక్టిజన్ క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలో ఏడు మంది సభ్యులు పోటీ చేయగా యాక్టిజన్ క్లబ్ ప్రెసిడెంట్‌గా టీ నిరీక్షణ యాక్టిజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా గోన రిత్వికలు విజయం






సాధించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారి టి రమణారెడ్డి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో యాక్టిజన్ క్లబ్ ఎన్నికల నిర్వహించడం జరిగిందని, ఈ ఎన్నికల విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల విజయం సాధించిన టి నిరీక్షణ గోన రిత్వికల చేత హెచ్‌ఎం విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన పోటీ తత్వాన్ని పెంపొందించేలా ఈ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సాధించిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 46వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలి

### మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)
నెల్లూరు 46వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ కాలువలు, సి సి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ..మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు 46వ డివిజన్ కార్పొరేటర్





వేలూరు ఉమామహేష్ మెమొరాండం అందజేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 46 వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ హాజరై.. మున్సిపల్ అడిషనల్ కమిషనర్ నందన్ గారికి 46 డివిజన్ సమస్యలపై మెమరాండం అందజేశారు. 46 డివిజన్ లోని స్వతంత్ర పార్క్ సాయిబాబా గుడి, కాకర్ల వారి వీధి ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. అలాగే 46 వ డివిజన్ లోని బాబు ఐస్ క్రీమ్ ఎదురువీధిలో కొత్తగా సి సి రోడ్డు నిర్మించినప్పటికీ.. కాలువల నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలంలో ఈ ప్రాంతంలో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 46వ డివిజన్ దేవి శెట్టి వారి వీధిలో రోడ్లన్ని దెబ్బతిని అధ్వానంగా తయారయ్యాయని..ఈ ప్రాంతం లో రోడ్డు నిర్మించాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్.. మాట్లాడుతూ 46వ డివిజన్ స్థానిక సమస్యలను అడిషనల్ కమిషనర్‌కు తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు సంబంధించిన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సైడ్ కాలువల ఏర్పాటు ఎంత అవసరమో కమిషనర్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే ఆయా సమస్యల పట్ల చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరామని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాల్లో ప్రశ్నించడమే గాక ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# అర్ధరాత్రి ఆగడాలకు చెక్

### ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు

### ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి ఆర్ శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
అర్ధరాత్రి బర్త్ డే కేక్ కటింగ్ పేరుతో డిజేలు పెట్టి, డాన్సలు వేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి ఆర్.శ్రీనివాస రావు తెలిపారు. రౌడీయిజముతో చేసిన చిన్న సంఘటనైనా తీవ్రంగా పరిగణించి వారిపై చట్ట పరముగా కఠిన చర్యలు తీసుకొని అటువంటి వారిపై రౌడీ షీట్లు తెరవబడుతుందన్నారు. వారిపై నిరంతరముగా పోలీసు నిఘా ఉంటుందని ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి ఆర్.శ్రీనివాస రావు తెలిపారు. మోటార్ వాహన చట్ట ప్రకారం మోటార్ సైకిల్లాకు ఉండవలసిన సైలెంసర్లు మార్పిడి చేసి వాహనాలను నడిపి శబ్ద కాలుష్యం చేసే వారిపై చట్ట ప్రకారము కఠినముగా చర్యలు ఉంటాయి. పగలైన, రాత్రి అయిన మైనర్లు వాహనములు నడిపి పోలీసు వారికి పట్టుబడితే వారిపైన, వారి తల్లిదండ్రుల పైన, వారికి వాహనములు ఇచ్చిన వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడును. కొప్పోలు ఫ్లై ఓవర్ వద్ద కొంత మంది యువకులు మోటార్ సైకిల్స్‌తో రేసింగ్ చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినది అటువంటి వారి మోటారు సైకిళ్ళు సీజ్ చేస్తామన్నారు. వారిపైన మోటారు వాహన చట్టము క్రింద , క్రిమినల్ ఆక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. వాహనదారులు (మోటారు సైకిల్స్ , ఇతర వాహనములు) మోటారు సైకిళ్ళు పైన, ఇతర వాహనాల పైన విధించబడిన ఈ-చలానా అపరాధ రుసుమును మీసేవ లో చెల్లించాలన్నారు. లేని యెడల వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఎవరి వాహనము పై ఈ చలానా పెండింగ్ ఉందని తెలుసుకోవాలంటే మీకు దగ్గరి లోని పోలీసు స్టేషన్‌ను సంప్రదించి కాని, మీసేవ సెంటర్ లో కానీ వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ చెప్పి తెలుసుకోవచ్చన్నారు. ఈ చలానా ఫర్ రిజిస్ట్రేషన్ యాప్‌లోనైనా వెరిఫై చేసుకోవచ్చునని ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి ఆర్ శ్రీనివాసరావు తెలిపారు.

# రోడ్లపై పుట్టినరోజు వేడుకలు

### జరిపితే కఠిన చర్యలు

### పోలీసుల హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ఒంగోలులోని కొప్పోలు జంక్షన్‌లో అర్ధరాత్రి సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే విధంగా, ప్రమాదాలు కలిగే విధంగా రోడ్లపై పుట్టినరోజు వేడుకలను కొంతమంది కాలేజీ విద్యార్థులు జరుపుకుంటున్నారని మా దృష్టికి వచ్చింది. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు. ట్రాఫిక్ గాని ఇతరుల ప్రాణాలకి గాని లేదా శాంతియుత జీవితానికి గాని ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. అలాగే హైవేలపై కొంతమంది కాలేజీ విద్యార్థులు బైక్ రేస్లు చేస్తున్నారని, వారిపై సమాచారం వస్తున్నది అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇలాంటివారు కేసులు నమోదైతే వారి చదువులు పూర్తయిన తర్వాత వారికి గవర్నమెంట్ ఉద్యోగాలపై, విదేశాలకు వెళ్లడానికి ఇచ్చే పాస్పోర్ట్ పొందటానికి ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఎలాంటి బైకులు ఇస్తున్నాం వారు వాటితో ఏం చేస్తున్నా ఏం చేస్తున్నారు వారు ఎలా చదువుతున్నారు ఏమైనా చెడు మార్గాల్లో వెళుతున్నారని వారిపై నిఘా ఉంచవలసిందిగా కోరారు. వారు చెడు మార్గాల్లోకి వెళ్లి తర్వాత పోలీస్ కేసులు కోర్టు కేసులు మొదలగు వాటిల్లో ఇబ్బందులు పడతారు కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారో గమనించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ప్రజలు, వాహనదారులు సహకరించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

### ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్‌ను నియంత్రించాలని ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ఒంగోలు పట్టణంలో ట్రాఫిక్‌ను సులభతరం చేసి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సోమవారం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ఎండలో నిలబడి దుమ్ము, ధూళి లెక్క చేయకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎండ తీవ్రతలో కూడా తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగుటకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ట్రాఫిక్ సంబంధించిన కేసు వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్స్‌లో నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారిని అవగాహన చేయించడంపై దృష్టి పెట్టాలని, స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో వాహనాలు వేగం తగ్గించడం, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం వంటి రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, వాహనాలను తనిఖీ చేయాలని, డ్రంకన్, డ్రైవ్ నిర్వహించాలని, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేసే ఆకతాయిలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కూడా నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని జిల్లా ఎస్పీ గారు ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని సూచించారు. బాగా విధులు నిర్వహించిన సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు. వాహనదారులు సిగ్నల్ వద్ద సహనం వహించి గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పుడు మాత్రమే రోడ్డును దాటాలన్నారు. సిగ్నల్ జంప్ చేసి వేరే పక్క గ్రీన్ సిగ్నల్ ఉన్నవారికి ఇబ్బంది కలిగించకుండా బాధ్యతాయుతంగా ఉంటూ, సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, నజీర్ బాషా, శ్రీనివాసరావు, మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.




# ఇళ్ల మధ్య మద్యం షాపు వద్దు

### కలెక్టరేట్ ముందు మహిళలు ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ఉప్పుగుండూరు గ్రామంలోని పురుషోత్తం కాలనీ ఎస్టీ కాలనీ వద్ద మద్యం షాపు ఏర్పాటు చేయడానికి తీవ్రంగా నిరసిస్తూ ఉప్పుగుండూరు గ్రామ మహిళలు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఇప్పటికే రెండు మద్యం షాపులు ఉన్నాయని, మూడోది తీసుకొచ్చి నివాసాల మధ్య పెట్టడం అన్యాయమని దానివల్ల ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నివాసాల మధ్య మద్యం షాపులు పెట్టడందుర్మార్గమని అన్నారు. మద్యం తాగిన వాళ్లు మధ్యమత్తులో ఇళ్ల మధ్యకు వచ్చి తలుపులు తడుతూ మంచాల మీద కూర్చొని దుర్భాషలాడుతున్నారని అన్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన తీసేపిస్తామని చెప్పి మళ్లీ మద్యం అందిస్తున్నారని అన్నారు. కాలేజీ స్కూలుకు వెళ్లే ఆడపిల్లలకు మద్యం బాబుల వల్ల రోజు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అదేమని అడిగితే ఇష్టం వచ్చినట్లు ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండని బెదిరిస్తున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి ఇళ్ల మధ్య మద్యం షాపు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్తుల మెండాల ఏడుకొండలు, ఎం అనంతలక్ష్మి, డి రమాదేవి, ఎస్‌వి సులోచన, సిహెచ్ అనసూయ, ఎం వెంకటశేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో కోటపోలూరు 2లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

### పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు

### వైద్యాధికారి డాక్టర్ ఐ రమణయ్య




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 28)
పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారికి నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని పేర్నాడు వైద్యాధికారి డాక్టర్ ఐ.రమణయ్య తెలిపారు. స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని కోటపోలూరు-2 సచివాలయంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కాగా, రామాపురం పిహెచ్ సి పరిధిలో అక్టోబరు 30న పెరియవెట్టు, నవంబరు 1న బివి పాళెం, నవంబరు 4న కారూరు, పూడిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.పద్మావతి, సర్పంచ్ గోవర్ధన్, సచివాలయ కార్యదర్శి ప్రభాకర్, స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, వై.వాణెమ్మ, హెచ్ఇఓ రవికుమార్, పిహెచ్ఎన్ నాగమణి, సూపర్వైజర్ కృష్ణకుమారి, ఎంఎల్ హెచ్ పి వై ప్రశాంతి, ఏఎన్ఎం హుసేనమ్మ, హెల్త్ అసిస్టెంట్ సలీమ్, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కామాఖ్య శక్తిపీఠం అత్యంత శక్తివంతమైంది

### - ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు - పొన్నూరు వేంకట శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
అష్టాదశ శక్తి పీఠాలలో అస్సాం రాష్ట్రంలోని కామాఖ్య శక్తిపీఠం అత్యంత శక్తివంతమైందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. దక్షయజ్ఞంలో యోగాగ్ని ద్వారా ఆత్మత్యాగం చేసిన సతీదేవి శరీరాన్ని 18 భాగాలుగా విష్ణుమూర్తి ఖండించగా సతీదేవి యోని భాగం పడిన ప్రదేశం కామాఖ్య శక్తిపీఠంగా ఆవిర్భవించిందన్నారు. శ్రీరమణ ఆధ్యాత్మిక కేంద్రంలో ముక్తినూతలపాటి మారుతీ వెంకట సుబ్రహ్మణ్యం రచించిన "మహామాయ కామాఖ్య " పుస్తకాన్ని రమణకేంద్రం అధ్యక్షులు కొప్పోలు హనుమంతరావు ఆవిష్కరించి రచయిత గురించి పరిచయం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ఏబీఎం కళాశాల ప్రిన్సిపాల్ పింగళి పాండురంగారావు మాట్లాడుతూ వేద వాంగ్మయం, పురాణాల మీద మంచి అవగాహన ఉన్న సుబ్రహ్మణ్యం రచించిన కామాఖ్య శక్తిపీఠం రచన భక్తులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. గ్రంథాన్ని లెక్చరర్ కొప్పోలు ఫణిరాజు సభకు పరిచయం చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుడ్లూరు రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిధులను, రచయిత ముక్తినూతలపాటి సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు.





## చీమకుర్తిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తా రోకో



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 28)
విద్యార్థులు ఎదురుకుంటున్న కొన్ని సమస్యలు పరిష్కరానికి జరుగుతున్న కాలవ్యాపకాన్ని గుర్తు చేస్తూ ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ, ఇంటర్ విద్యార్థులతో నిరసన ర్యాలీ, చీమకుర్తి బస్టాండ్ సెంటర్ లో రాస్తా రోఖోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సానుకూలమైన ప్రకటన రాకపోతే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. చలో విజయవాడకు పిలుపునిస్తాం అని చెప్తూ డిమాండ్స్ ను తెలియచేసారు. డిమాండ్స్‌లో విద్యా దీవెన వసతి దీవెన బకాయిల విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు మేస్ చార్జిలు విడుదల చేయాలని, వాటిని ధరలకు అనుగుణంగా నిర్ణయించాలన్నారు. అమ్మకు వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000 ఇవ్వాలని, జీవో నెంబర్ 77 రద్దుచేసి పిజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రకాశం జిల్లా యూనివర్సిటీకి నిధులు కేటాయించాలన్నారు. చీమకుర్తిలో డిగ్రీ ఎగ్జామ్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు డి.వాసుబాబు, మండల నాయకులు నాగుల్ మీరా, ప్రవీణ్, ప్రసాద్, ప్రేమ్ కుమార్, మణి పాల్గొన్నారు.

## ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో సామాన్లు ధ్వంసం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**

**జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన షేక్ జమీల**



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 28)
నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదురుపల్లిలో షేక్ జమీల, తన ఇద్దరు కుమారులు నివాసముంటున్నారు. ఆదివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో పక్క ఇంట్లో ఉంటున్న మగ్బుల్, సాలెహ, ఇమాంసా తమ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న ఫర్నిచర్ మొత్తం ధ్వంసం చేసి, 20 వేల రూపాయల నగదు, రెండున్నర సవర నల్లపూసల దండను అపహరించారని,ఈ విషయాన్ని చేజర్ల పోలీసులకు సమాచారం అందించినా వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారి ఇంట్లోకి వెళ్తే తమపైనే కేసులు వేస్తామని బెదిరించారని, న్యాయం కోసం సంగం సిఐ వేమారెడ్డి దగ్గరకు వెళ్తే ఆయన మగ్బుల్ కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడే ప్రయత్నం చేసిన వారు వినకపోగా స్టేషన్లో కూడా గొడవ చేశారని, ఆదురుపల్లి పట్టా సర్వే నెంబరు 490 ను మగ్బుల్ వారు 590 గా మార్చి అధికారులను, మోసం చేస్తున్నారన్నారు. విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని, లేకపోతే ఆత్మహత్య చేసుకుంటామని జామీలా ఆవేదన వ్యక్తం చేసింది.

## నందవరంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)
మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో సోమవారం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, , కోనంకి శ్రీనివాసులు నాయుడు ఆదేశాల మేరకు,తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త ఎంపులూరి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో టిడిపి సభ్యత్వంపై పలువురు కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండేందుకే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానం చేపట్టడం జరిగిందన్నారు. అంతేగాక టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు తోపాటు బీమా పాలసీ అందించనుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వద్ద ఉద్రిక్త వాతావరణం

**అఖిలపక్ష నేతలతో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముట్టడి**

**అవకాశం లేదంటూ అడ్డుకున్న భద్రతా సిబ్బంది**

**సిబ్బందిని నిలదీసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి, అఖిలపక్ష నేతలు**

**ఉద్రిక్త వాతావరణంలోనే మధ్యలోనే వెళ్లిపోయిన పోర్టు సీఈవో**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆదాని కృష్ణపట్నం పోర్టులో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. కానీ కృష్ణపట్నం పోర్టులో ఉన్న కంటెంట్ టెర్మినల్ గత వైసీపీ ప్రభుత్వం తొలగించింది. ఈ తొలగింపు వల్ల ఈ పోర్టులో పనిచేస్తున్న 20 వేల మందికి ఉపాధి అవకాశం కోల్పోయారు. దీనిపై అప్పట్లో తెలుగుదేశం పార్టీ తీవ్ర స్థాయిలో ధోజి మెత్తడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, దాని కోటంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. దీన్ని తీసుకొని కృష్ణపట్నం పోర్టుకి తరలించాలని తరలించాలని సోమవారం అఖిలపక్ష నేతలతో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అదాని పోర్టును సందర్శించడం జరిగింది. కానీ మీకు అనుమతి లేదంటూ భద్రత సిబ్బంది అడ్డుకోవడం జరిగింది. మీడియా వారు సీఈఓ ఆఫీసు దగ్గరికి చేరుకోగా పోర్టు సీఈఓ చర్చించకుండానే వెళ్లిపోవడం జరిగింది.










# ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**కార్యక్రమంకు 71 ఫిర్యాదులు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చినారు. తనకు ఫ్లిప్ కార్డ్ నుండి కాల్ చేసి, స్కోడా కారు వచ్చిందని, కారు లేక డబ్బులు కావాలా అని అడుగగా తాను డబ్బులు కావాలని అడిగినట్లు, వారు బ్యాంకు డీటెయిల్స్, ఆధార్, పాన్ నెంబర్, ఫోటో అడిగినారు. వారు ఫీజు నిమిత్తం డబ్బులు చెల్లించాలని అడుగగా ఫోన్ పే ద్వారా విడతల వారిగా రూ.1,64,000 డబ్బులు కట్టించుకొని కారు, డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు నాగులుప్పలపాడు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. చీటి పాట పేరుతో తన వద్ద నుండి చీమకుర్తికు చెందిన ఒక వ్యక్తి 5 లక్షల గల రెండు చీటిలు కట్టించుకొని (ఫోన్ పే ద్వారా) చివరకు డబ్బులు చెల్లించకుండా కట్టిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలుకు చెందిన భాదితురాలు ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**బ్యాంక్ ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి**

**కెనరా బ్యాంకులో ఖతాదారులు అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి**

**సీనియర్ బ్రాంచ్ మేనేజర్ పిలుపు**




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 28)
ప్రతినిత్యం ఆన్‌లైన్ ఆఫ్ లైన్ ద్వారా పెరుగుతున్న సైబర్ నీరాలతో ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్న తరుణంలో కెనరా బ్యాంక్ ఖాతా దారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు కెనరా బ్యాంక్ చర్యలు చేపట్టింది. ఆ మేరకు సింగరాయకొండ కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ మీడియాతో వివరిస్తూ సోమవారం సాయింత్రం 4 గంటలకు కెనరా బ్యాంక్ ఆవరణలో ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో కెనరా బాంక్ రీజినల్ మేనేజర్ రవికిరణ్, సింగరాయకొండ సిఐ చావా హాజ రత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర ఖాతా దారులు పాల్గొని అవగాహన కల్పిస్తారని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గజ్జంకొండ రామాంజనేయులు తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాలతో ఖాతాదారులు నష్ట పోకుండా చట్టపరంగా అవగాహన కలిగి ఉండేందుకు కెనరా బ్యాంక్ ఖాతాదారుల అవగాహన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా బాంక్ ఖాతాదా రులకు బాంక్ సేవల గురించి బాంక్ మేనేజర్ బిల్లా విజయ భాస్కర్‌లు అవగాహన కల్పిస్తారని సీనియర్ మేనేజర్ రామాంజనేయులు తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే దామచర్లను కలిసిన నూతన డీఆర్వో ఓబులేసు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
ప్రకాశం జిల్లా డీఆర్వోగా నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఓబులేసు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను సోమవారం మర్యాదకపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ సమస్యతో వచ్చిన త్వరగా పరిష్కరించే విధంగా పనిచేయాలని డిఆర్‌ఓకి సూచించారు.



# అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలి

### కమిషనర్ ఛాంబర్ లో బైఠాయించిన మున్సిపల్ కార్మికులు
### కమిషనర్ ఫిర్యాదుతో మున్సిపల్ ఛాంబర్ కు చేరుకున్న పట్టణ ఎస్ఐ, పోలీసులు
### నిబంధనం విరుద్ధంగా కమిషనర్ కార్యాలయంలో ధర్నా చేయకూడదంటూ చెప్పిన ఎస్ఐ
### తమ ఉద్యోగాలు ఇప్పించాలంటూ ఎస్ఐ కాళ్లు పట్టుకున్న కార్మికులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 28)**
అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని కోరుతూ గత 13 రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ అధికారులు నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్ వద్దకు వెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించే వరకు ఇక్కడే ఉంటామని సమాధానం చెప్పే వరకు బయటకు వెళ్ళమని ఛాంబర్‌లో బైటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ 13 రోజులుగా కార్మికులు రోడ్లమీద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ అధికారులకు గాని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు గాని ఏమాత్రం కనికరం లేదని అన్నారు. రాజ్యాంగబద్ధంగా పాలన చేస్తామన్న పాలకులు, అధికారులు నియమ నిబంధనలు తుంగలో తొక్కి కార్మికుల పొట్టగొట్టే చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు. మా సమస్య పరిష్కారం అయ్యేవరకు మీ ఛాంబర్ వదిలి బయటకు వెళ్ళమని కార్మికులు ఛాంబర్ లో బైఠాయించి జరిగింది ఇంతలో కమిషనర్



పట్టణ ఎస్ఐకి ఫోన్ చేసి పిలవడం జరిగింది. వ్రాతపూర్వకంగా కార్మికుల పై కేసు రాసి ఇవ్వడం జరిగింది. ఎస్ఐ చాంబర్లో ధర్నా చేయడం సరికాదని వారించడం జరిగింది. దీంతో కార్మికులు ఒక దశలో ఎస్ఐ కాళ్లు పట్టుకొని మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి లేదా మమ్మల్ని చంపండి అని ఆయనకు మొర పెట్టుకోవడం జరిగింది.



ఛాంబర్ లో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని కార్మికుల పొట్టకొట్టే చర్యలు మానుకోవాలని నినాదాలు ఇచ్చారు. మాకు కమిషనర్ హామీ ఇచ్చేవరకు మేము చాంబర్ వదిలి వెళ్ళమని కార్మికులు తెగేసి చెప్పారు. దీంతో కమిషనర్ కార్మికులను మేము తొలగించలేదు. కేవలం తాత్కాలికంగా పని ఆపడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకొని మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు బైఠాయింపు నిష్క్రమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, సిఐటియు నాయకులు నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు కే సుబ్బరాయుడు, యూసఫ్, పి శ్రీను, శేశిరెడ్డి, కనకయ్య, రమణ, వెంకటయ్య, అల్లూరయ్య, చెన్నకేశవులు, సుబ్రహ్మణ్యం, కేశవ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన బిజెపి నాయకులు సత్యనారాయణ, సరోజిని



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 28)**
విజయవాడలో జరిగిన బీజేపీ రాష్ట్రస్థాయి సభ్యత్వ సమావేశంలో పెద్దారవీడు మండలం బిజెపి నాయకులు సత్యనారాయణ, సరోజిని పాల్గొనడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలసి దృశ్యాలతో సన్మానించారు. అనంతరం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆయన సానుకూలంగా సమాధానం ఇస్తూ త్వరలోనే మీ నియోజకవర్గంలోనీ కేంద్ర విద్యాలయము రాజంపల్లి (గోద్రాలికొండ), ఎర్రగొండపాలెం డయాలసిస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటన చేస్తానని హామీ ఇస్తారన్నారు.

## శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ తొలగించి నూతన ట్యాంక్ ఏర్పాటు చేయండి

### ఓడూరు ఉజ్వలరెడ్డి వినతి





**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 28)**
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం గ్రామంలో పాఠశాల ఆవరణలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ శిదిలావస్థకు చేరుకుంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఇందిరకు సత్యవేడు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వలరెడ్డి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆ ట్యాంక్ నుంచి త్రాగునీటి సరఫరా అవుతుందని వాటర్ ట్యాంక్ పెచ్చులూడి అడుగు భాగాన పడుతున్నాయని, అందువల్ల నీరు కలుషితం అవుతుందని అంతేగాక ఆ ప్రమాదకర ట్యాంక్ పక్కనే ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గ్రామ సచివాలయం ఉన్నందువల్ల నిత్య విద్యార్థులు ఆ ట్యాంక్ ఆవరణలోనే ఆటలాడుకుంటారు, కావున రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణం నూతన ట్యాంక్ నిర్మాణ పలు చేపట్టాలని అలాగే పంచాయతీ పరిధి గ్రామాల్లో ఉన్న అన్ని వాటర్ ట్యాంకులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం వాటర్ ట్యాంక్ పరిశీలించిన ఆమె సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## అటవీ యేతర ప్రాంతంలో చెట్లు పెంపకం పై అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 28)**
భారతదేశంలోని అటవీ యేతర ప్రాంతంలో చెట్ల పెంపక కార్యక్రమం అయినముక్కల గ్రామంలో హనుమంతునిపాడు మండలంలో అవగాహన, శిక్షణ సదస్సు రైతులకు ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా రైతులకు ఆగ్రోఫారెస్ట్రీ మీద అవగాహన మరియు శిక్షణ సదస్సులో వివిధమైన మొక్కలు ఎలా నాటాలి, అడవి జాతి మొక్కలు అలానే ఉద్యానవన మొక్కలను అగ్రికల్చర్ భూమి లో ఎలా నాటితే దాని వల్ల వచ్చే ఉపయోగాలను రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వెలుగు ఆఫీసు నందు ఎఫ్ పి ఓ సిసి అశోక్ , ట్రీస్ ఔట్సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా ప్రోగ్రాం స్టేటే అసోసియేట్ ప్రతాప్ నేతృత్వంలో జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిఎం పి.రజిని కుమారి మాట్లాడుతూ ఆగ్రో ఫారెస్ట్ గురించి విలువైన సమాచారాన్ని రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది రైతులు పాల్గొన్నారు.



## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)**



నెల్లూరు, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ అంశాలపై ఎక్కువ శాతంలో అర్జీలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, మరియు భూ సర్వే సమస్యలపై అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అర్జీ దారులను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. పరిష్కరించలేని సమస్యలను అర్జీలకు రాతపూర్వకంగా ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ రకాల సమస్యలపై 302 అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం సంతపేటకు చెందిన కారణి వెంకటేశ్వర్లు వికలాంగుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ట్రై సైకిల్ కావలసిందిగా కోరుచు గతంలో అర్జీ ఇచ్చి ఉన్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కరణి వెంకటేశ్వర్లకు 50 వేల రూపాయలు విలువగల ట్రైసైకిల్ ను కలెక్టరేట్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఇఓ జె.మోహన్ రావు, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర,డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కనకదుర్గ భవాని, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపూడి కోనేరుతో ప్రమాదం

### పొంచి ఉందన్న వార్తకు స్పందించిన ఆర్ అండ్ బి శాఖ
### కోనేరు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏఈ లక్ష్మీ దీప్తి





**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 28)**
మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్ కి కుత వేటు దూరంలో ఉన్న పాతలకాలం నాటి కోనేరు తో ప్రమాదం పొంచి ఉందన్న శాంతి ఆంధ్ర శీర్షిక కు స్పందించిన కొండపి ఆర్అండ్‌బి శాఖ ఏఈ లక్ష్మీ దీప్తి సోమవారం కోనేరు, రహదారిని స్వయంగా పరిశీలించారు. ఎయిర్టెల్ ప్రైవేట్ కంపెనీ తీస్తున్న పైపులైన్ గుంతలు కారణంగా కోనేరుతో ప్రమాదం ఉందన్న విషయాన్ని స్వయంగా ఏ.ఇ చూశారు, ఎయిర్టెల్ కంపెనీ కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎక్కడైతే రహదారి దెబ్బతినిందో అక్కడ రిపేరు పనులు చేసేందుకు ఒప్పించడం జరిగిందని ఆకారణంగానే జెసిబి ద్వారా పనులు చేయిస్తున్నట్లు ఏ ఈ తెలిపారు,రహదారి మార్జిన్‌లో గుంతల దగ్గర మట్టిని రోలర్ తొక్కించి సమస్యకు పరిష్కారం మార్గం చూపుతున్నట్లు ఏఈ లక్ష్మీ దీప్తి వివరించారు.

## నేడు మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)**
మెప్మా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు, అమ్మకాలను విస్తృత పరిచేందుకు అక్టోబర్ 29, 30 తేదీలలో స్థానిక అద్దంకి బస్టాండ్, బాపూజీ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా, సోనో విజన్ ముందు రోడ్ ప్రక్కన మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహించడం జరుగుతుందని మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ళ రవికుమార్ తెలిపారు. 29, 30 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఇందులో డ్వాక్రా ఉత్పత్తులను కథ, వస్త్ర, ఆభరణ, ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరించి నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది ఒంగోలు నగర ప్రజలు మెప్మా అర్బన్ మార్కెట్ ను దర్శించాలని, కొనుగోలు చేయాలని తెలిపారు.

## అనుమానాస్పదంతో వ్యక్తి మృతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 28)**
మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన గుంటక సత్యనారాయణ మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాండ్ల కులముకు చెందిన గుంటక సత్యనారాయణ తన సొంత ఇంటిలో ఒంటరిగా జీవిస్తూన్నట్లు, సత్యనారాయణకు బీపీ షుగర్ రోగాలు ఉన్నట్లు, రోగాలకు మందులు వాడుతున్నారు. మృతుడు బాత్రూంలోకి వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడి చనిపోయి సుమారు ఐదు రోజులు అయి ఉంటుందని, మృతుడి ఇంటిలో ఎవరు లేనందున మృతుడి ఇంటిలో నుంచి దుర్వాసనలు వచ్చి చూడగా చుట్టుపక్కల వారు గమనించి ఫిర్యాది ఉషారాణికి తెలియపరిచినట్లు, ఫిర్యాది పోలీస్ స్టేషన్ వచ్చి రిపోర్టు వచ్చిన మేరకు మార్కాపురం రూరల్ ఎస్ఐ పి అంకమ్మరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఏసీబీ ఆఫీసులో ప్రతిజ్ఞ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 28)
విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2024 సందర్భముగా సోమవారం ఏసీబీ ఆఫీసు నందు సిబ్బందితో ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అవినీతిని నిర్మూలించాలని తెలిపారు, ఈ కార్యక్రమం డే బై డే వన్ వీక్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శేషు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యస్.ఐ , జేబీఎన్ ప్రసాద్, ఎస్కే మస్తాన్, షరీఫ్ అండ్ స్టాప్ పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# వక్ఫ్ బోర్డుకు పూర్వ వైభవం తెస్తాం

## ముస్లిం మైనార్టీ సెల్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 28)
వక్ఫ్ బోర్డుకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని ముస్లిం మైనార్టీ సెల్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన నంద్యాల నుంచి అమరావతి వెళుతూ మార్గ మధ్యంలో పొదిలిలో కాసేపు సేద తీరారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లింల పక్షపాతి అన్నారు. ముస్లిం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు నిరంతరం పోరాడుతామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ముస్లింలకు పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం ఆయనను స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, ముస్లింమైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, నాయకులు సయ్యద్ ఇమాంసా, ముల్లా గౌస్, షేక్ షబ్బీర్, అల్లాభక్ష్, ముల్లా ఖయ్యూం, యాసీన్, బుచ్చిబాబు, మెహరున్నీసా బేగం, ఎస్ఆర్ షబ్బీర్, ముల్లా మాషక్, కరీం బాష, ఖాదర్ భాష, షేక్ మహబూబ్ బాష, తదితరులు పాల్గొన్నారు.






# మూడో రోజు టీడీపీ సభ్యత్వ నమోదును నిర్వహించిన దాదా





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 28)
కంభం పట్టణంలోని చిన్న మసీదు వీధిలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్తర్ షైక్ హుస్సేన్ (దాదా) నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించినటువంటి పార్టీ భరోసా ఇచ్చినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈసారి కార్యకర్తలకు ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచడం జరిగిందని అదేవిధంగా మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్య, వైద్యం, ఉద్యోగానికి కూడా భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 54 బూత్ కన్వీనర్ పి.నాగూర్ వలి ఖాన్,డి. ఖాదర్ వలి(చమన్ ), సయ్యద్. సుభాని, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలతో ముచ్చటించిన ఎంపి మాగుంట

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 28)
వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు వెళుతూ మార్గమధ్యంలోని పొదిలిలోని మార్కాపురం అడ్డ రోడ్డు వద్ద గల ఆన్ టీ షాపు నందు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి వచ్చారు. అక్కడ కాసేపు స్థానిక టీడీపీ నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నాయకులు మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ మాగుంట దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని






ఎంపి హామీ ఇచ్చినాట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మూరబోయిన బాబురావు యాదవ్, నాగంపల్లి సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, టైల్స్ అంజిరెడ్డి, హరి, ఆన్ టి నిర్వాహకులు మూరబోయిన ప్రభాకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా ప్రారంభమైన టి వనం, మయూరి ఫుడ్స్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 28)
నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా సోమవారం టి వనం, మయూరి ఫుడ్స్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఘన ప్రారంభించారు. మహానగరాలకు ధీటుగా మన నెల్లూరులో రుచికరమైన, ఆరోగ్యకరమైన జూస్స్, టిఫిన్స్ ,ఫుడ్స్ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు ప్రజలందరూ వచ్చి మా రెస్టారెంట్స్‌ను సందర్శించి మీ యొక్క అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరుతున్నామని రెస్టారెంట్ కార్యావకులు వీరారెడ్డి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పార్టీ కార్యదర్శులు మరియు 25 కళా సంఘాల కన్వీనర్లు ఆర్ట్ అకాడమీ అమిర్ జాన్ బాజీ, ఈవెంట్ మేనేజర్ భాస్కర్ బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాడు మాట్లాడుతూ' ఇటీ వనం అనేది నెల్లూరులోని మొట్టమొదటిసారిగా ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నీవు ప్రారంభించామన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని మేము ప్రారంభించిన ఈ టి వనం, మయూరి ఫుడ్సను ప్రజలు అందరూ వచ్చి ఆశీర్వదించాలని కోరారు.

# బెల్టుషాపుపై ఎక్సైజ్ సిఐ అరుణకుమారి దాడి 152 మద్యం బాటిళ్ళు స్వాధీనం



## కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 28)
నూతన మద్యం దుకాణాలు ప్రారంభమైన తర్వాత సర్కిల్ పరిధిలోని కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన బెల్టు షాపులో అక్రమ మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ శాఖ సిఐ టి అరుణకుమారి దాడి చేసి పట్టుకున్నారు. పొదిలి ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో సోమవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ దాడిలో ఓ వ్యక్తి అక్రమంగా విక్రయిస్తున్న 152 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. పట్టుకున్న సరుకు విలువ సుమారు రూ.26 వేలు పై చిలుకు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ దాడిలో ఆమెతో పాటు ఒంగోలు నుంచి వచ్చిన ఎస్‌టిఎఫ్ టీము సభ్యులు, స్థానిక ఎక్సైజ్‌శాఖ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





